## క్లుప్తంగా

### మనఊరు- మనబడి పనుల పరిశీలన



ట్యాంక్‌ను పరిశీలిస్తున్న జంగయ్య, ప్రజాప్రతినిధులు

**కడ్తాల్:** మన ఊరు మనబడి పథకంతో పాఠశాలల్లో సౌకర్యాలు మరింత మెరుగుపడుతున్నాయని నోడల్ అధికారి జంగయ్య అన్నారు. జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండల పరిధిలోని సాలార్‌పూర్ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మన ఊరు–మన బడి పథకం కింద పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యుదీకరణ, డ్రింకింగ్ వాటర్ సదుపాయం, మరమ్మతులు, టాయిలెట్ల నిర్మాణం, ప్రహరీ నిర్మాణం, వంటగది నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఖలీల్ అహ్మద్, సర్పంచ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ధనంజయగౌడ్, నాయకులు ఉన్నారు.

### ఘనంగా బిక్కన్ సాహెబ్ ఉర్సు



గంధం ర్యాలీని ప్రారంభిస్తున్న సర్పంచ్ జంగయ్య

**మాడ్గుల:** మండలంలోని ఆర్కపల్లి బిక్కన్ సాహెబ్ ఉర్సు గంధంను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి సోమవారం తెల్లవారుజామున ఒంటెపై దర్గాకు తరలివెళ్లిన గంధం కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ జంగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గంధం తీసుకెళ్లే ర్యాలీలో గ్రామస్తులు, యువకులు పెద్దఎత్తున పాల్గొని బ్యాండుమేళాలు, డీజె సౌండ్‌ల మధ్యన నృత్యాలు చేస్తూ కోలాహలంగా గంధంను దర్గా వరకు చేర్చారు. అనంతరం భక్తులు బిక్కన్ సాహెబ్ దర్గా వద్ద కందూర్లు చేసి దట్టీలు కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగయ్య, ఎంపీటీసీ జ్యోతి, ఉపసర్పంచ్ బిక్కుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ జమీలొద్దీన్, వార్డు సభ్యులు సిరసవాడ సతీష్, కార్యదర్శి చోటేమియా, ఎస్.కె.జాన్, యూసూఫ్, జంగయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు బాసటగా నిలుద్దాం

మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య



సమావేశంలో చైర్మన్ చంద్రయ్య, సభ్యులు

**ఇబ్రహీంపట్నం:** వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు బాసటగా ఉంటుందని చైర్మన్ ఎర్పుల చంద్రయ్య అన్నారు. నూతన పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఇబ్రహీంపట్నంలోని కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పరిచి రైతులకు అన్నివిధాల అండగా ఉంటామన్నారు. గ్రామాల్లో పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. మార్కెట్ కమిటీ తరుపున సహాయం అందిస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్వకోల్ రవీందర్‌రెడ్డి, సభ్యులు పాశం రవీందర్‌గౌడ్, రాములు, పావని, మల్లేశ్, శంకర్‌నాయక్, యాదయ్య, జానీపాషా, మంగ , అడల గణేశ్, వెంకట్‌రెడ్డి, మిర్యాణం కిరణ్ కుమార్, శ్రీనివాస్‌గుప్త, మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి, పీఎస్‌సీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, వ్యవసాయాధికారి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**కడ్తాల్:** మండల కేంద్రంలోని వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన చెన్నమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలుసాయమందించారు. అదే విధంగా మాసనోళ్ల యాదయ్య కుటుంబానికి రూ.3 వేలు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన బండికృష్ణకు రూ.3 వేలు, మంజుల కుటుంబానికి రూ.2వేలు సాయం అందించారు.

**మృతుల కుటుంబాలకు..**

**ఆమనగల్లు:** ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఇరువురి కుటుంబాలకు సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి, టీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఎగిరిశెట్టి సత్యం దంపతులు ఆర్థికసాయం అందించారు. సోమవారం వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.4 వేలు చొప్పున ఆర్థికసాయం అందించారు.

**అంజయ్య కుటుంబ సభ్యులకు..**

**ఇబ్రహీంపట్నం రూరల్:** ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లి గ్రామానికి చెందిన కర్రే అంజయ్య ఇటీవల మరణించారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్ నాగన్‌పల్లి గ్రామానికి చేరుకొని అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# అసాంఘిక కార్యకలాపాల అడ్డా

- రెండేళ్లుగా ఎస్సీ బాలుర వసతి గృహం నిరుపయోగం
- మద్యం సేవించడానికి అడ్డాగా మార్చుకున్న మందుబాబులు
- ఉపయోగంలోకి తేవాలంటున్న ప్రజలు



నక్కర్తమేడిపల్లిలోని ఎస్సీ బాలుర వసతి గృహం

**యాచారం:** వందలాది మంది విద్యార్థులతో ఒకప్పుడు కిటకిటలాడిన నక్కర్తమేడిపల్లి ప్రభుత్వ బాలుర వసతి గృహం ప్రస్తుతం విద్యార్థుల్లేక నిరుపయోగంగా మారింది. విద్యార్థులు లేకపోవడంతో దాదాపు రూ.30 లక్షలకు పైగా ఖర్చుచేసి నిర్మించిన భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంది. ఒకప్పుడు నక్కర్తమేడిపల్లిలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహంలో చదువుకోవడానికి యాచారం మండలంతో పాటు కందుకూర్, మాడ్గుల్, ఆమన్‌గల్, మంచాల, ఇబ్రహీంపట్నం తదితర మండలాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుకునే వారు. ఈ వసతి గృహంలో చదువుకున్న వేలాది మంది ప్రస్తుతం ఉన్నత స్థానంలో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఈ వసతి గృహంలో ఉండేందుకు విద్యార్థులు ఆసక్తి చూపించకపోవడంతో రెండేళ్లుగా మూసేశారు. అప్పటినుంచి ఈ వసతి గృహం గురించి పట్టించుకునేవారు కరువయ్యారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల పెట్టెలు, నీటి శుద్ధి కేంద్రం నిరుపయోగంగా మారాయి. విలువైన సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లారు.

**చీకటి పడిదంటే..**

చీకటి పడిదంటే చాలు ఈ భవనంలో పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. పర్యవేక్షణ చేసేవారు లేకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారింది. ఒక్కోసారి మందుబాబులు తాగిన మైకంలో ఘర్షణలు పడిన దాఖలాలు ఉన్నాయి. అయితే కొద్దినెలలుగా ఈ భవనంలో తాత్కాలికంగా తపాలా కార్యాలయం కొనసాగిస్తున్నారు. తపాలా లెటర్స్, పెన్షన్లు అందజేయడం జరుగుతుంది. అయితే తపాలా కార్యాలయం మధ్యాహ్నం మూసివేసిన తర్వాత స్థానికంగా ఉండే మందుబాబులు భవనంలోకి చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఈ భవనాన్ని ప్రజా అవసరాల కోసం ఉపయోగంలోకి తీసుకరావాలి.

**ఉపయోగంలోకి తీసుకువస్తాం**



నక్కర్తమేడిపల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని త్వరలో అధికారులతో కలిసి సందర్శిస్తా. అసాంఘిక కార్యకలపాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటాం. స్థానిక నాయకులు, వసతి గృహం ఉన్నతాధికారులతో మాట్లాడి భవనాన్ని ప్రజావసరాల కోసం ఉపయోగించుకునేలా చర్యలు తీసుకుంటాం. పోలీసులతో మాట్లాడి పెట్రోలింగ్ ఏర్పాటు చేయిస్తాం.

– విజయలక్ష్మి, ఎంపీడీఓ, యాచారం

# ముగిసిన బ్రహ్మోత్సవాలు



రథాన్ని లాగుతున్న భక్తులు

**కడ్తాల్:** కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామంలో కొలువైయున్న శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఆరురోజుల పాటు భక్తజన సందోహం మధ్య వైభవంగా వేణుగోపాల స్వామి ఉత్సవాలు కొనసాగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి స్వామివారికి పూజలు జరిపారు. వేదపండితులు రామానుజన్ చార్యులు, చక్రవర్తి చార్యులు, ఆదిత్యచార్యులు, ఆనందచార్యులు పాల్గొన్నారు.

**ఘనంగా రథోత్సవం**

**తలకొండపల్లి:** మండల పరిధిలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చెన్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. కన్నుల పండువగా కొనసాగిన కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. కార్యక్రమంలో సర్పంచ్ కిష్టమ్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు యాదయ్య, కుమార్, ఆలయ నిర్వాహకులు, అర్చకులు వెంకటేశ్వరశర్మ, శ్యాంసుందర్‌శర్మ, శ్యాంసేట్, శేఖర్, పర్వతాలు, నర్సింహ, చంద్రకుమార్, ఎమిరెడ్డి రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**ముగిసిన బ్రహ్మోత్సవాలు**

**ఆమనగల్లు:** ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో శ్రీ అలివేలు మంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిసాయి. ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్టీ జగన్, నాయకులు సత్యం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సునీల్

**తుర్కయంజాల్:** దశలవారీగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని 18వ వార్డు కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. సోమవారం కమ్మగూడలోని భవానీపురం కాలనీలో సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామారావు, రమేష్, వెంకటేష్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కోదండరెడ్డి

**యాచారం:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండరెడ్డి అన్నారు. మర్రి నిరంజన్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం యాచారం మండల పరిధిలోని యాచారం, మాల్, నల్లవెల్లి, చింతపట్ల, గునుగల్, గునుగల్ ఆదర్శ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. యాచారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు తన చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి మాట్లాడుతూ... పేద విద్యార్థుల మెరుగైన విద్య కోసం మర్రి నిరంజన్‌రెడ్డి విలువైన స్టడీ మెటీరియల్‌ను అందజేయడం అభినందనీయమని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ... పేద విద్యార్థులు చదువులో వెనుకబాటుకు గురికావద్దనే ఉద్దేశంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల హెచ్‌ఎంలు రాజేందర్, వరలక్ష్మి, మోహన్‌రెడ్డి, సురేష్, భాస్కర్, ఎంఎన్‌ఆర్ యువసేన అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తితోనే పాదయాత్ర



అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

బీఆర్‌ఎస్ యువనేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

**యాచారం:** అంబేడ్కర్, గాంధీజీ, జగ్జీవన్‌రామ్‌ల స్ఫూర్తితోనే తాను ప్రగతి నివేదన పాదయాత్ర చేపట్టినట్లు బీఆర్‌ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి అన్నారు. ప్రగతి నివేదన పాదయాత్ర సోమవారం చింతుల్లకు చేరుకుంది. ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఇంటింటికెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన చౌరాస్తాలో అంబేడ్కర్, గాంధీజీ, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. నాడు రాజకీయ ఘర్షణలతో అల్లకల్లోలంగా ఉండే చింతుల్ల గ్రామం నేడు అభివృద్ధితో శాంతియుతంగా మారిందని అన్నారు. గ్రామంలో అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయిస్తానని అన్నారు. ఖాళీ స్థలం ఉన్న పేదలకు త్వరలో ఇంటినిర్మాణం కోసం రూ.3 లక్షల నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలోని యువతకు రెండు క్రికెట్ కిట్లను అందజేశారు. 14 ఏళ్ల కాలంలో చింతుల్ల గ్రామంలో దాదాపు రూ.10 కోట్ల అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, గ్రామసర్పంచ్ సబిత, మాజీ సర్పంచ్ సత్యపాల్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రాజశేఖర్‌రెడ్డి, నాయకులు రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మంచాల: ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నేతలు

**బీఆర్‌ఎస్‌లో చేరిక**

**మంచాల:** ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండల పరిధిలోని చిత్తాపూర్ గ్రామానికి చెందిన పలువురు సోమవారం బీఆర్‌ఎస్ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో యాదగిరి, జశ్వంత్, భాను, నవీన్, అనిల్, దిలీప్, నితిన్, వినయ్, శివ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, చిత్తాపూర్ సర్పంచ్ నాగరాజ్‌గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, ఎంపీటీసీ సభ్యురాలు సుకన్య, నాయకులు జంగారెడ్డి పాల్గొన్నారు.

# మహాత్ముడికి ఘన నివాళి



ఆమనగల్లు: గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు

**ఆమనగల్లు:** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని ఆమనగల్లు పట్టణంలో సోమవారం ఆర్యవైశ్యసంఘం, బీఆర్‌ఎస్, యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని గాంధీజీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రముఖులు నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు అనురాధ, విజితారెడ్డి,ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

**గాంధీ మార్గం అనుసరణీయం**

**తలకొండపల్లి:** గాంధీ మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంకటాపూర్ గేట్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఎమ్మెల్యే గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసురెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ నర్సింహ, సర్పంచ్ శ్రీశైలం, శక్రి, ఉప సర్పంచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో..**

**కడ్తాల్:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతిని నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేష్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



తలకొండపల్లి: ఆలయ ముఖద్వార పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**తలకొండపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. దెబ్బతిన్న రోడ్లకు అవసరమైన నిధులు మంజూర్ చేయించి మరమ్మతులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సోమవారం మండల పరిధిలోని దేవునిపడకల్ సమీపంలోని వెంకటాపూర్ గేట్ వద్ద పడకల్–చెవులపల్లి ఆర్‌అండ్‌బీ బీటీ రోడ్డు మరమ్మతు పనులకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రారంభించారు. ఉపాధిహామీ పథకం కింద రూ.138 కోట్లు విలువ చేసే సిమెంట్ రోడ్లు మంజూర్ చేశామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో సుమారుగా రూ.50 కోట్లు విలువ చేసే 33 రోడ్లు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం తలకొండపల్లి, మాడ్గుల్, ఆమన్‌గల్ మండలాల నాయకులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

**సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత**

పడకల్‌కు చెందిన అనూషకి మంజూరైన రూ.26,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ తిరుపతి, ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసురెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**ఆలయాల అభివృద్ధికి కృషి**

దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవుని పడకల్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ముఖద్వారాన్ని దాత దోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి, వైఎస్సార్‌టీపీ కల్వకుర్తి ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ శ్రీశైలం, రమేష్, శక్రి, ఉపసర్పంచ్ తిరుపతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్, మాజీ ఎంపీటీసీ రవి, రైతుసంఘం నాయకుడు కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నిరుపేదలకు వరం..**

**కడ్తాల్:** నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం వరమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం కొండ్రిగానిబోడ్ తండా పంచాయతీకి చెందిన సేవ్యానాయక్‌కు రూ.60వేల సీఎం ఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. సోమవారం ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ చెక్కును అందించారు. నాయకులు బిక్కునాయక్, రమేశ్ ఉన్నారు.

### కొనసాగుతున్న కంటివెలుగు

**ఆమనగల్లు:** ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. రెండో విడత కంటి వెలుగులో భాగంగా మంగళపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం 152 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి, డాక్టర్లు పరీక్షిత్ నరేందర్, మంజులాదేవి, సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**వైద్య శిబిరం తనిఖీ**

**తలకొండపల్లి:** మండల కేంద్రంలో కొనసాగుతున్న కంటివెలుగు వైద్య శిబిరాన్ని సోమవారం తహసీల్దార్ కృష్ణ తనికీ చేశారు. ఇప్పటి వరకు ఈ కేంద్రంలో 909 మంది రోగులను పరీక్షించినట్లు డాక్టర్ స్నేహ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, జ్యోతయ్య, ఉప సర్పంచ్ అనిల్, డాక్టర్ నర్సింహ, డీఈఓ అవినాష్, కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.

### నిరుపేద ఇంటి నిర్మాణానికి 'వీఆర్‌వన్' చేయూత

**మంచాల:** నిరుపేదలకు అండగా నిలుస్తామని వీఆర్‌వన్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.కె.భిక్షపతి అన్నారు. సోమవారం మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామానికి చెందిన హైమావతికి గృహనిర్మాణ నిమిత్తం 30 బస్తాల సిమెంట్, ఒక ట్రాక్టర్ ఇసుకను ఫౌండేషన్ ద్వారా ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లప్ప, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రకాంత్, వెంకటేశ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పీహెచ్‌ఎస్‌లో కరాటే శిక్షణ తరగతులు

**కడ్తాల్:** ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని కరాటే శిక్షణ మాస్టర్లు మహేశ్, సతీశ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాణి లక్ష్మీబాయి బాలికల ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. సమాజంలో బాలికలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే బాలికలు ఖచ్చితంగా కరాటే శిక్షణ పొందాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం దేవేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆలయ అభివృద్ధికి నిధులివ్వండి



ఎమ్మెల్యే మంచిరెడ్డితో ఆలయ కమిటీ సభ్యులు

**ఇబ్రహీంపట్నం రూరల్:** పోచారం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, పాలకవర్గం సభ్యులు సోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కలిశారు. ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ కృపేశ్ సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్ గొరిగే కృష్ణ, పాలకవర్గం సభ్యులు కలిసి దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.డైరెక్టర్లు జంగయ్య, ఇబ్రం, రవీందర్‌రెడ్డి, అనిత.. ఎమ్మెల్యే మంచిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పోచారం ఉపసర్పంచ్ భగీరథ సాగర్, బీఆర్‌ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి, గ్రామశాఖ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రమేశ్, చంటి, శివ, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

**జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**

ఫిబ్రవరి 2వ తేదీ నుంచి జరగబోయే మంగళ్‌పల్లి మహమ్మాయి దేవీ కల్యాణమహోత్సవాల(జాతర)ను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉత్సవాలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, కృష్ణరాజు, నాగేష్, టీఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జంగయ్య, మాజీ అధ్యక్షుడు బాబులు, కోఆప్షన్ సభ్యులు గోపాల్‌గౌడ్, రసూల్‌ఖాన్, కోరే జంగయ్య, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'భారత్ జోడో' విజయోత్సవ సంబురాలు



తలకొండపల్లి: టపాసులు కాల్చుతున్న కాంగ్రెస్ నాయకులు

**తలకొండపల్లి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర విజయవంతంగా ముగియడంతో సోమవారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. గతేడాది సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో ప్రారంభమైన జోడోయాత్ర 134 రోజుల పాటు 4,084 కి.మీ కొనసాగి సోమవారం కశ్మీర్‌లో ముగిసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పడకల్ గేట్ వద్ద టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహేశ్, టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, సోషల్ మీడియా కన్వీనర్ అజీం, కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి రవీందర్‌యాదవ్, జనార్ధన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అంజయ్యగుప్తా పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌కు పెరిగిన ప్రజాదరణ**

**యాచారం:** రాహుల్‌గాంధీ పాదయాత్రతో దేశంలో కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరిగిందని.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఏఐసీసీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి కోదండరెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్ర ముగింపు సందర్భంగా సోమవారం యాచారం మండల కేంద్రంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్‌రెడ్డి, దెంది రాంరెడ్డి, యాదయ్యచారి, భాస్కర్ నాయక్, శంకర్‌గౌడ్, శ్రీనువాస్‌రెడ్డి, కర్రె బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**యాత్ర చరిత్రాత్మకం**

**కడ్తాల్:** రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ యాత్రను దిగ్విజయంగా పూర్తిచేసిన సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, నాయకులు పాల్గొన్నారు.